జై శ్రీమన్నారాయణ!
బాలల చిత్రగీత శ్లోకాలు
(21-30)
తెలుగు లో పద్యాలలోకి అనువదించిది.
కీ.శే. శ్రీమాన్ అద్దంకి శ్రీరంగాచార్యులు గారు

11-10(21).

అనేక వక్త్రనయనం అనేకాద్భూత దర్శనమ్ |
అనేక దివ్యాభరణం దివ్యానేకోద్యతాయుధమ్ ||

ఎన్నినోరులొ, కన్నులో యెన్నలేము
పింత గొలుపు దృశ్యమ్ముల పేనపేలు
ఆభరణములనేకము లమరియుండె
ఎన్నియో యాయుధముల పైకెగసి సిలచె.

11-24(22).

నభస్స్పృశం దీప్తమనేక వర్ణం వ్యాత్తాననం దీప్తపిశాలనేత్రం |
దృష్ట్వా హి త్వాం ప్రవ్యధితాంతరాత్మా ధృతిం న పిందామి శమం చ పిష్ణో! ||

అంబరము దాటి నీ దీప్తి యనతసిండె
రంగు రంగుల భంగుల చెంగలించి
కన్నులన్ నిప్పులన్ గ్రక్కి మిన్ను ముట్టి
కోరలన్ పిచ్చి నీదగు నోళ్ళుదెరచి
భీకరమగు నీ రూపము భీతి గొలుపు
అదరి పడుచుండె నాదగు నంతరాత్మ
శాంతి నశియించె దేవ ! నా స్వాంతమందు.

11-40(23).

నమః పురస్తాదథ పృష్ఠత స్తే నమోఽస్తు తే సర్వత ఏవ సర్వ! |
అనంత పీర్యామిత పిక్రమ స్త్వం సర్వం సమాప్నోషి తతోఽసి సర్వః ||

వందనమ్ములు నర్పింతు ముందువెనుక
నన్నివైపుల, గరుణతో నందుకొనుము
వీరుడవు శూరుడవు నీవు విశ్వమెల్ల
మంత గలవయ్య, జగదీశ! వింతగొలుప.

12-7(24).

తేషామహం సముద్ధర్తా మృత్యుసంసార సాగరాత్ |
భవామి న చిరాత్ పార్థ! మయ్యావేశిత చేతసామ్ ||

మనసు నామీద నిలుపుచు మసలుచున్న
మృత్యు సంసారజలధిలో మునుగకుండ
భవజలధి దాటి వారల బైట జేర్చి
ఉద్ధరింతును వానినే సిద్ధముగను.

13.1. (25)

శరీరం సుక్షేత్రం- పసిడి పంటలు పండిచు.

ఇదం శరీరం కౌంతేయ! క్షేత్ర మిత్య భిధీయతే |
ఏతద్యో వేత్తి తం ప్రాహుః క్షేత్రజ్ఞ ఇతి తద్విదః ||

దేహమును క్షేత్ర మనుచు దెలియవలయు
దేహమును దెలిసిన వాని దెలియవలయు
పార్థ! క్షేత్రజ్ఞుడని, ఇట్లు పల్కువారు
తత్వవిదు లిల రెండింటి తత్వమెరుగు.

14.18 ( 26)

దారులు వేరైతే- గమ్యం ఒకటెలా అవుతుంది?

ఊర్ధ్వం గచ్ఛంతి సత్త్వస్థాః మధ్యే తిష్ఠంతి రాజసాః |
జఘన్య గుణ వృత్తిస్థాః అధో గచ్ఛంతి తామసాః ||

సత్వ నిరతుడు నూర్ధ్వమౌ స్థాయి నెగడు

రాజసుడు నిలిచును మధ్య రంగమందు
దుష్టగుణము లలము కొని దుఃఖమందు
తామసుడు పడు పాతాళ తలములందు.

15-1(27).

ఊర్ధ్వ మూలమధ శ్శాఖం అశ్వత్థం ప్రాహు రవ్యయం |
ఛందాంసి యస్య పర్ణాని య స్తం వేద స వేదవిత్ ||

సృష్టి యన నొక పరమ విశిష్టమైన
వృక్షరాజ మశ్వత్థమై యుండు, దాని
ఊర్ధ్వమై మూలముండు మహోన్నతమ్ము,
శాఖలుండున్ను క్రిందకు సాగి సాగి
ఆకులే వేద ఋక్కులై యలము కొనుము,
దీని తెలిసిన వేదముల్ తెలిసి నట్లు.

17-4(28).

యజంతే సాత్త్వికా దేవాన్ యక్షరక్షాంసి రాజసాః |
ప్రేతాన్ భూతగణాం శ్చాన్యే యజంతే తామసా జనాః ||

సాత్వికులు పూజసేతురు చక్రధరుని
పరమ పురుషుని భక్తితో పదములాని,
రాజసులు కొలుతురు యక్ష రాక్షసులను,
భూతప్రేతాదులను బట్టి పూజసేయు
చుంద్రు తామసు లిలలోన జూడగలము.

18-61(29).

ఈశ్వర స్సర్వభూతానాం హృద్దేశేఽ ర్జున తిష్ఠతి |
భ్రామయన్ సర్వభూతాని యంత్రారూఢాని మాయయా ||

సకలచేతనా చేతన జగములందు
హృదయ సీమల కూర్చుండి ముదముతోడ
యంత్ర మటులుగ ద్రిప్పు నయ్యాత్మ విభుడు

మాయ యను తనశక్తిచే మరుగులేల
జగము లన్నిటి గిర గిర చక్రమటుల.

18.78(30)

శ్రీకృష్ణుని అండలో ధర్మమనే ధనుస్సును పట్టి నిలిస్తే-
జీవన సమరంలో విజయం తథ్యం.

యత్ర యోగేశ్వరః కృష్ణో యత్ర పార్థో ధనుర్ధరః |
తత్ర శ్రీ ర్విజయో భూతిః ధ్రువా నీతి ర్మతి ర్మమ ||

ఎచట యోగేశ్వరుడు కృష్ణు డీశ్వరుండు
అర్జునుడు ధనుర్ధరుడును అలరుచుండ్రు
సిరియు విజయ విభూతులు చెలువు మీద
నీతి నిలిచి యుండు నచట నిక్కువముగ!.

ఓం తత్సత్ . బాలల చిత్రమాలిక సమాప్తం.
సర్వం శ్రీకృష్ణార్పణమస్తు.
1వ అక్టోబర్, 2005

ఓం శ్రీకృష్ణార్పణమస్తు!